క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

సారంగాపూర్/జగిత్యాలరూరల్: మండలంలోని బట్టపల్లిలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆదివారం భూమిపూజ చేశారు. గ్రామస్తులు సొంత ఖర్చుతో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు పూదూరి శోభన్, ప్రధాన కార్యదర్శి అర్రె ప్రేమానందం, సాయిలు, జలపతి, ధర్మయ్య, ప్రసాద్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులకు సంబంధించిన మంజూరు పత్రం అందించారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్య కర్తలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రాయికల్: క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ మండలంలోని అల్లీపూర్‌లో అత్తినేని రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. యువకుల్లో క్రీడల ద్వారా శారీరిక సామర్థ్యం నైపుణ్యత పెరుగుతుందన్నారు. టోర్నీ విన్నర్ గా హరీశ్ టీం, రన్నర్ గా గణేష్ టీం నిలిచాయి. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, నాయకులు అత్తినేని గంగారెడ్డి, ఏం బారి వెంకటేశ్, వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీకి వినతి



ఎల్.రమణకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మల్యాల: మల్యాల పద్మశాలీ సంఘ భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ ఎల్.రమణకు సంఘం నాయకులు ఆదివారం వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఎల్.రమణ నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బోడ గోవర్ధన్, తాటిపాముల రాజేందర్, బండారి అశోక్, ఆంజనేయులు, లింగమూర్తి, కృష్ణ పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్, రఘురాముల కోట గ్రామాల్లో ఆదివారం ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, వాసాల శ్రీధర్, డాక్టర్ గీతిక, డాక్టర్ సంజీవ రెడ్డి, డాక్టర్ స్పజన, డాక్టర్ ప్రశాంత్ పాల్గొని, 233 మంది రోగులుకు ఉచితంగా వైద్య సేవలతో పాటు ఉచితంగా రోగ నిర్ధారణ పరీక్షలు, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

నృసింహుడి సన్నిధిలో ఎల్ఐసీ జోనల్ మేనేజర్



ఆలయ ప్రాంగణంలో ఎల్ఐసీ అధికారులు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో ఆదివారం ఎల్ఐసీ జిల్లా అధికారులతో కలిసి స్వామివార్లను దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ వేద పండితులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ఎల్ఎన్ స్వామి, ఎల్ఐసీ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు



జగిత్యాలటౌన్: మహేంద్ర మేదరి సంఘం ఆధ్వర్యంలో నల్లపోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో మహేంద్ర మేదరి సంఘం ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన మహిళలు నల్లపోచమ్మకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

మల్లన్న స్వామికి బోనాలు



కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట, దూలూర్ గ్రామాల్లో మల్లికార్జునస్వామి బోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ఒగ్గు పూజారులు పట్నం ముగ్గు వేసి పూజలు చేశారు. సాయంత్రం వేళ భక్తులు బోనాలతో గ్రామం నుంచి ఆలయం వరకు ఊరేగించారు. బోనాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

క్రీడా ప్రాంగణం.. నెరవేరని లక్ష్యం

- పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండిన ప్రాంగణాలు
- నిర్వహణను మరిచిన అధికారులు
- నిరుపయోగంగా మారిన వైనం



కథలాపూర్‌లో క్రీడా ప్రాంగణంలో చెత్తాచెదారం

కథలాపూర్: గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటేలా తీసుకెళ్లాలని గత ప్రభుత్వం గ్రామానికో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసింది. ఒక్కో ప్రాంగణం కోసం ఉపాధిహామీ పథకం నిధులను వినియోగించి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశారు. కొన్ని గ్రామాల్లో మైదానాలు ఏర్పాటు చేయడంతో విద్యార్థులకు, యువతకు ఉపయోగపడుతుండగా... మరికొన్ని గ్రామాల్లో చెత్తాచెదారం నిండి నిరుపయోగంగా మారాయి. ఫలితంగా క్రీడా ప్రాంగణం ఏర్పాటు లక్ష్యం నెరవేరడం లేదని క్రీడాకారులు వాపోతున్నారు.

నిర్వాహణను మరిచిన అధికారులు..

కథలాపూర్ మండలంలో 19 గ్రామాలుండగా.. 19 గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో సుమారు మూడేళ్ల క్రితం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ఒకొక్క క్రీడా ప్రాంగణం కోసం సుమారు రూ. 50 వేలు వెచ్చించినట్లు అధికారులు పేర్కొన్నారు. క్రీడా ప్రాంగణాలను గ్రామపంచాయతీలకు అప్పట్లోనే అప్పగించారు. వీటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో క్రీడా ప్రాంగణాల్లో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయాయి. కొన్ని గ్రామాల్లో వ్యాయమం కోసం ఏర్పాటు చేసిన సామగ్రి సైతం కనిపించడం లేదని స్థానికులు తెలిపారు. అప్పట్లో క్రీడా ప్రాంగణాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ కోర్టులను తయారుచేసిన అధికారులు సామగ్రిని సమకూర్చకపోవడంతో నిరుపయోగంగా మారాయి. పలు గ్రామాల్లో ఉన్న క్రీడా ప్రాంగణాలు వినియోగంలోకి వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు.

ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి



గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రభుత్వం, అధికారులు ప్రోత్సహించాలి. యువత, విద్యార్థులు తీరిక వేళల్లో ఆటలు ఆడుకునేందుకు వీలుగా క్రీడా ప్రాంగణాలను తీర్చిదిద్దాలి. గ్రామపంచాయతీలు క్రీడల కోసం ప్రత్యేకంగా నిధులు వెచ్చించాలి. అప్పుడే గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు ఉన్నత స్థాయిలో రాణించగలుగుతారు.

– బండి భాస్కర్, వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు, కథలాపూర్

క్రీడలపై చిన్నచూపు తగదు



ప్రభుత్వం క్రీడలపై చిన్న చూపు చూడటం తగదు. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినప్పటికీ నిర్వాహణను పట్టించుకోకపోవడం దారుణం. ప్రతీ క్రీడా ప్రాంగణంలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ కోర్టులు తయారు చేయించి ఆట వస్తువులు అందుబాటులో ఉంచాలి. గ్రామాల్లో క్రీడలు నేర్పేందుకు ప్రత్యేకంగా కోచ్‌ను ఏర్పాటు చేయాలి. అప్పుడే క్రీడాకారులు రాణించగలుగుతారు.

– పొలెపు రాజేశ్, యువకుడు, తాండ్ర్యాల

పీఆర్‌టీయూ ఆవిర్భావ వేడుకలు

జగిత్యాలటౌన్: పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) ఆవిర్భావ వేడుకలు ఆదివారం జగిత్యాల ధరూర్ క్యాంపులోని సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆనందరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్ష,కార్యదర్శులు ఆనందరావు, అమర్నాథరెడ్డి మాట్లాడుతూ పీఆర్‌టీయూ ఆవిర్భావం నుంచి ఉపాధ్యాయుల సమస్యల కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. సంఘం అభివృద్ధికి కృషి చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు కోగిల సత్యనారాయణ, పెడిపల్లి సత్యనారాయణరావు, దండె గంగాధర్, మోర గోవర్ధన్‌లను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏవిఎస్ రాజు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

రాయికల్: ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అధికారం దక్కించుకోవడంతో రాయికల్ మండలం భూపతిపూర్‌లో ఆదివారం కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బొడ్డుపెల్లి జగన్, సీనియర్ నాయకులు చిట్టెటి రఘునందన్ రెడ్డి, ఏలేటి రమేష్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, పురుషోత్తం, పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి కృషి

కోరుట్ల: యాదవుల సంక్షేమానికి కృషి చేసేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని జగిత్యాల జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు గణవేని మల్లేశ్ అన్నారు. ఆదివారం కోరుట్ల మండలం సంగెంలో యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గనవేని మల్లేశ్ మాట్లాడుతూ, యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లాలో యాదవ సంఘం సభ్యత్వాలు జోరుగా సాగుతున్నాయన్నారు. సమావేశంలో యాదవ సంఘం నాయకులు కల్లూరి దేవయ్య, అరికంటి సాగర్, ముక్కెర రాజగంగారాం, బీస మల్లేశ్, పోతర్ల మల్లేశ్, ముక్కెర మల్లేశ్, మధుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

మల్యాల: మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ దూస వెంకన్న ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. భవిష్యత్ లో పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా నిచ్చారు. పార్టీలో చేరిన దూస వెంకన్నను మల్యాలలో మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, నక్క అనిల్, నాగులపేట సంజీవ్ తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, సొసైటీ డైరెక్టర్ బట్టు విజయానంద్ పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

మెట్‌పల్లి: ఓ అనాథ శవానికి మెట్‌పల్లి మున్సిపల్ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించారు. మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామ శివారులోని కెనాల్‌లో రెండు రోజుల క్రితం మహిళ మృతదేహం కొట్టుకువచ్చింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు కెనాల్‌లో నుంచి మృతదేహన్ని బయటికి తీయించారు.మెట్‌పల్లి ప్రభుత్వా సుపత్రిలోని మార్చురీకి మృతదేహన్ని తరలించి భద్రపరిచారు. మృతదేహం కొట్టుకువచ్చినట్లు ఫోటోను సోషల్ మీడియాలో సైతం వైరల్ చేశారు.రెండు రోజులైనప్పటికీ సంబంధికులు ఎవరు రాలేదు.దీంతో ఆదివారం మున్సిపల్ సిబ్బంది అంత్యక్రియలు పూర్తి చేశారు.

క్రీడాకారులకు గెలుపోటములు సహజం



కప్ అందిస్తున్న ఆది శ్రీనివాస్, నర్సింగారావు

కోరుట్ల/కోరుట్ల రూరల్: క్రీడాకారులు గెలుపు ఓటములు సహజంగా తీసుకొని మరింత రాణించేందుకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు స్మారకార్థం నిర్వహిస్తున్న కేపీఎల్ సీజన్ 5 ముగింపు కార్యక్రమంలో పాల్గొని క్రికెట్ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. రత్నాకర్ రావు మచ్చ లేని నాయకుడని మాలాంటి వారికి స్ఫూర్తి అని ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షుడు తిరుమల గంగాదర్, కొంత రాజం, నాయకులు జిందం లక్ష్మీనారాయణ, ఆర్గనైజర్లు మార్త బాలరాజు, ఎండీ మోతఈజ్, షబ్బీర్,మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపించండి

కోరుట్ల: ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జీ జువ్వాడి నర్సింగరావు కోరారు. స్థానిక జీఎస్ గార్డెన్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. విద్యారంగం అభ్యున్నతికి ఏళ్ల తరబడి పనిచేస్తున్న నరేందర్‌రెడ్డి సరైన అభ్యర్థి అని గుర్తు చేశారు.వారి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నియామకం

మల్యాల: మండల కేంద్రంలోని జామ మసీదు అధ్యక్షుడిగా షేక్ బాబును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నిర్వాహకులుగా రిజ్వాన్ సిద్ధిఖీ, ఉస్మాన్ బేగ్ వ్యవహరించారు. షేక్ బాబును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మోయిన్ బేగ్, షేక్ సాజిద్, అబ్దుల్ కరీం, సల్మాన్, యూసుఫ్, పాల్గొన్నారు.

విజ్ఞాన విహారయాత్రకు వెళ్లిన విద్యార్థులు



విహారయాత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కథలాపూర్: కథలాపూర్ జెడ్పీ హైస్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 15 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. ఇటీవల ఐదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన అస్సెస్‌మెంట్-1 పరీక్షల్లో పాఠశాలల వారీగా టాపర్‌గా నిలిచిన ఇద్దరు విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్లారు. 15 పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులు విహారయాత్రకు వెళ్లారు. నిర్మల్ జిల్లా బాసరలో సరస్వతి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం శ్రీరామసాగర్ ప్రాజెక్టును, సారంగాపూర్‌లోని హనుమాన్ దేవాలయంను సందర్శించారు. వాటి చరిత్రను ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మారంపెల్లి అర్జున్, హెచ్‌ఎంలు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, పరమేశ్వర్, కృష్ణారావు, బాలకిషన్, సాయిరెడ్డి, విజయ్,చంద్రమౌళి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



జగిత్యాలటౌన్: పట్టణంలోని గీతా విద్యాలయం 1995–96 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని హోటల్ వశిష్టలో అపూర్వ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 30 ఏళ్ల తర్వాత కలుసుకుని, ఆత్మీయ పలకరింపులతో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సరదాగా గడిపారు. తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గర్వందుల మధుకర్‌గౌడ్, శేర్ విజయ్‌కుమార్, పులివెంట్ల శ్రీకాంత్, కూనారపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



సారంగాపూర్: మండలంలోని ధర్మనాయక్‌తండా లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో క్రీడా ప్రాంగణం నిర్వాహణ సరిగా లేకపోవడంతో ప్రాంగణం నిండా చెట్లు, పొదలతో నిండిపోయింది. అధికారులు స్పందించి దీనిని అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: గంగాధర్ ఎంపీడీవో, సారంగాపూర్, సెల్ నంబర్: 8919101609

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఘనంగా శ్రీనల్లగుట్ట లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం

మల్యాల: మండలంలో మానాల శ్రీ నల్లగుట్ట లక్ష్మీ నర్సింహాస్వామి కల్యాణోత్సవం ఆదివారం మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు క్షీరాభిషేకం నిర్వహించారు. గ్రామంలోని వందలాదిమంది భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం

వెల్గటూర్:మండలంలోని స్తంభంపల్లిలోని శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని ఆదివారం కనులపండువగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ పూజలు చేశారు. స్థానిక నాయకులు భక్తులు పాల్గొన్నారు.

12 నుంచి భీమన్న జాతర మహోత్సవాలు

రాయికల్: పట్టణంలోని భీమన్న ఆలయంలో ఈ నెల 12వ తేదీ నుంచి జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దేవుని రాజం ఆదివారం తెలిపారు. 12న భీమేశ్వర స్వామి కల్యాణం, 13న స్వామి వారి దర్శనం, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, 14న రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

శివాలయానికి అరకిలో వెండి నాగపడిగే

రాయికల్: పట్టణంలోని శివాలయానికి ఓ అజ్ఞాత వ్యక్తి అరకిలో వెండి నాగపడిగెను బహూకరించారని ఆలయ నిర్వాహకులు ఎనుగందుల రమేశ్ తెలిపారు. నాగపడిగె విలువ సుమారు రూ.58వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

పెగడపల్లి: మండలంలోని లింగాపూర్‌లో శ్రీలక్ష్మీ నృసింహస్వామి బ్రహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం నిత్యహోమం, బలిహరణ, తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పాల్గొని పూజలు చేశారు.

వేంకటేశ్వరస్వామి జాతరలో నాయకులు

మేడిపల్లి: మండలంలోని పోరుమల్లలో జరుగుతున్న వేంకటేశ్వర స్వామి జాతరలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ మార్కెపెడ్ చైర్మెన్ లోక బాపురెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్ రావు పాల్గొన్నారు. శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి నియోజకవర్గ ప్రజలను సంతోషంగా ఉంచాలని కోరారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి



మాట్లాడుతున్న యాదగిరి బాబు

కోరుట్ల రూరల్: ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు అన్నారు. పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఢిల్లీ విజయం స్ఫూర్తితో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో భూమన్న, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి, కోరుట్ల అసెంబ్లీ ప్రభారి భోగ శ్రావణి, పట్టణ అధ్యక్షుడువెంకటేశ్, జిల్లా కన్వీనర్ వడ్డెపల్లి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

పంటల సస్యరక్షణపై నేడు అవగాహన సదస్సు

రాయికల్: మండలంలోని భూపతిపూర్‌లో సోమవారంమామిడి, ఆయిల్ పామ్ పంటలు సాగు చేసే రైతులకు పంటల సస్యరక్షణపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జగిత్యాల నియోజకవర్గ ఉద్యానవనశాఖ అధికారి కె.స్వాతి తెలిపారు. రైతు మామిడి, ఆయిల్ పామ్ తోటల్లో ప్రస్తుతం చేపట్టే సస్యరక్షణ చర్యలపై ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి పొలాస వ్యవసాయ పరిశోధన విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలు పాల్గొన్నారని,అధిక సంఖ్యలో రైతులు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



యూరియా కోసం రైతుల పాట్లు

మేడిపల్లి: మండల వ్యాప్తంగా రైతులు యూరియా సమస్య ఎదురుకుంటున్నారు, సరిపోయినంత యూరియా లేకా రైతులు సొసైటీల ముందు బారులు తీరుతున్నారు. మేడిపల్లి ప్యాక్స్ సెంటర్ గోదాం ముందు ఆదివారం రైతులు యూరియా కోసం ఎగబడ్డారు. సరైన మోతాదులో యూరియా దొరకడం లేదని వాపోయారు. యూరియా సమస్య తీర్చాలని రైతులు కోరుతున్నారు.